ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

మల్యాలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారవు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 30: ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. మంగళవారం మల్యాలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహిళా సంఘ భవనం, సీసీ రోడ్లు, అంకంపల్లిలో జీపీ భవననిర్మాణానికి శంకుస్థాపన, రూ.19 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మడిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, శివలింగానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాల ఏర్పాటు సాధ్యమైందన్నారు. అంకంపల్లిలో జీపీ భవనానికి భూమిని విరాళంగా ఇచ్చిన గ్రామస్తులు వేల్పుల నారాయణ, వేల్పుల వెంకన్నను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంపత్, జడ్పీటీసీలు తిరుపతిరెడ్డి, సుమలత-శంకర్‌లాల్, సర్పంచులు చిరంజీవి, రాజేశ్వరి-సదయ్య, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఉప సర్పంచులు గోవర్ధన్, విజయ, ఎంపీటీసీలు సంపత్, రాంచంద్రం, తహసీల్దార్ జాహిద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి , ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఓదెల, జనవరి 30: ఉప్పరపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం సర్పంచ్ ఓదెలు ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ సదయ్య, నాయకులు లెనిన్, రాకేశ్, సురేశ్, రాజయ్య, రాజేశ్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్

వేలం ప్రకటన

ఈ క్రింది వాహనము మాకు రావలసిన బకాయిల నిమిత్తం తేది: 06-02-2024 మంగళవారం రోజున మ॥ 3.00 గంటలకు మా ఆఫీసు ఆవరణలో వేలం వేయబడును. తుది నిర్ణయం ఫైనాన్స్ వారిదే Name: Revelli Rajkumar, S/o. Pisaraiah, H.No. 2-89/6, Vill: Pandilla, Mdl: Kalva Srirampur, Dist: Peddapalli, JOHNDEER 5310, NO: AP25AH3452, Model: 2011.

ఓంశ్రీ మణికంఠ హైర్ పర్చేస్ & ఫైనాన్స్
గౌతంనగర్, బెల్లంపల్లి రోడ్, మంచిర్యాల-504208
Cell: 98498 66392, 99891 68001

మల్లన్న ఆలయ హుండీల లెక్కింపు

ఓదెల, జనవరి 30: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలోని హుండీలను ఆలయ ఆవరణలో మంగళవారం లెక్కించారు. రూ. 30,77,643 వచ్చి ట్లు ఈవో సదయ్య తెలిపారు. పెద్దపల్లి దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సుజాత పర్యవేక్షణలో హుండీ డబ్బులను లెక్కించారు. ధర్మకర్తలు బత్తుల రమేశ్, మ్యాడగోని శ్రీకాంత్, రాపర్తి మల్లేశ్, రౌతు స్వర్ణలత-జలపతి, చింతం మొగిలి, వెంకటస్వామి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం, జనవరి 30 : మండలంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గ్రామ మహిళా సమాఖ్య భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. బొమ్మారెడ్డిపల్లి, లంబాడి తండా (బీ), మల్లాపూర్, కానంపల్లి, రచ్చపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. పత్తిపాక, బొమ్మారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు శాశ్వత ప్రాతిపదికన సాగునీరు అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాగునీటి సమస్యపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. బొమ్మారెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు గదులకు నిధులు కేటాయిస్తామని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామ శివారులోని కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మజ, ప్యాక్స్ చైర్మన్ బలరాంరెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతి, సర్పంచులు జితేందర్ రావు, ప్రేమలతారెడ్డి, చంద్రానాయక్, వరలక్ష్మి, మనీషారెడ్డి, సుధాకర్, ఎంపీటీసీలు వేణుగోపాల్ రెడ్డి, సరిత, రోజారాణి, ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ రజిత తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 30: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం ఎల్కలపల్లి గేట్ నుంచి సబ్బితం వరకు రోడ్డు కు శంకుస్థాపన, వైకుంఠధామం, బతుకమ్మ ఘాట్‌ల సీసీ రోడ్ల ఏర్పాటు, సోలార్ సిస్టమ్, స్వయం సహాయక సంఘ భవనం, మినీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం అడ్డగుంటపల్లి నుంచి బృందావన్ గార్డెన్ వరకు కాలినడకన పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ సిటిజన్‌తో సమావేశమయ్యారు. ఇక్కడ సర్పంచ్ స్వరూపారాజ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

గోదావరిఖని, జనవరి 30: సింగరేణి గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబ్ ఇవ్వాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం భాస్కరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 2ఏ గనిలో ప్రమాదంలో మైనింగ్ సర్దార్ మాందాడి సమ్మిరెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య కృషి వల్ల సమ్మిరెడ్డి కుమారుడికి ఫోర్‌మన్ ట్రైనీగా ఉద్యోగం ఇవ్వడానికి అంగీకరించిన సీఎండీ బలరాం నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నెలల తరబడి జీఎం ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ గ్రాట్యుటీ చెల్లించకుండా ఆర్జీ-1 యాజమాన్యం వేధింపులకు గురి చేస్తుందని ఆరోపించారు. హెల్త్ కార్డు కింద 8 లక్షలు కాకుండా రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వెంకటరెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, బండారి శ్రీనివాస్, నరేశ్, కనకరాజు, భాస్కర్, విక్రం, రమేశ్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- పనుల పురోగతిపై పక్షం రోజులకోసారి సమీక్ష
- రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, జనవరి30: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ, సీడీపీ, సీఎస్‌ఆర్, సీబీఎఫ్ ఫండ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సమీక్షించారు. జిల్లాలో ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ, సీడీపీ, సీఎస్‌ఆర్, సీబీఎఫ్ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులపై 15 రోజులకోసారి సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైన పనులను గుర్తించి వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రహదారులు, డ్రైయిన్, లైటింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సీఈవరవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీశ్‌బాబు, ఎస్ఈ రషీద్, ఆర్ అండ్ బీ ఇన్‌చార్జి ఈఈ రాములు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ పోస్టర్ల విడుదల

జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్‌తో కలిసి జంతు సంరక్షణ చర్యలు, కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం సందర్శన

జ్యోతినగర్, జనవరి 30: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల వర్క్‌షాప్ శిక్షణను మంగళవారం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సందర్శించారు. శిక్షణలో నేర్చుకుంటున్న ప్రయోగాలను తెలుసుకున్నారు. వర్క్‌షాప్ ముగిసిన అనంతరం ఉపాధ్యాయులకు సైన్స్ కిట్ అందజేస్తామన్నారు. దీని ద్వారా 40 ప్రయోగాలను విద్యార్థులకు పాఠశాలలో తెలియజేసే అవకాశం ఉందన్నారు. ఇక్కడ టెక్ మహేంద్ర ప్రతినిధి డాక్టర్ రేవతి బృందం, జిల్లా అకాడమిక్ ఇన్‌చార్జి పీఎం శేక్, జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం అధ్యక్షుడు అంజన్‌కుమార్, ప్రధానకార్యదర్శి నరేశ్, పాఠశాల హెచ్ఎం జయరాజ్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, జనవరి30: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదనాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీం కింద 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఈ నెల 31 నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయ సం ఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ ఆహార పరిశ్రమలు, గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. రైస్ మిల్లులు, సార్ట్ టెక్స్, ఎఫ్ ఆర్‌కే మిషనరీకి సంబంధించి సబ్సిడీ రుణ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్ కు సంబంధించిన వివరాలతో డీఆర్‌పీ మియాపురం రామకృష్ణను నేరుగా లేదా సెల్ నంబర్ 6305345388లో సంప్రదించాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తును సమీకృత కలెక్టరేట్ లోని రూమ్ నంబర్ 231లోని జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సమర్పించాలని వివరించారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి కల్పన

పెద్దపల్లి కమాన్, జనవరి 27 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి కల్పన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటర్ ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మూడు విడుతల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 32 జనరల్, 16 వొకేషనల్ ప్రాక్టికల్ కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు ఉంటాయన్నారు. దీనికి పరికరాలు, సీసీ కెమెరా, తాగునీరు తదితర వసతులు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రయోగ పరీక్షల్లో సైన్స్ విద్యార్థులు 2698, వొకేషనల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1093, రెండో సంవత్సరం విద్యార్థులు 1036 మంది హాజరు కానున్నట్లు వివరించారు. మొదటి విడుత ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 5 వరకు, రెండో విడుత 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు, మూడో విడుత 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉంటాయని వెల్లడించారు. ప్రయోగ పరీక్షల తర్వాత ఫిబ్రవరి 16న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు, 17న పాత విద్యార్థులకు నైతికత, మానవ విలువల పరీక్ష, ఫిబ్రవరి 19వ తేదీన పర్యావరణ విద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్‌ను విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో కళాశాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దుల పరిశీలన

ధర్మారం,జనవరి30: కానంపల్లి శివారులో భీమన్న చెరువు శిఖంలో కోల్పోనున్న రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులను అటవీ, నీటి పారుదల శాఖల అధికారులు మంగళవారం పరిశీలించారు. చెరువు నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం 13 జూలై 2023న రూ.14.30 కోట్ల నిధులను మంజూరు చేయగా టెండర్లు కూడా పూర్తయ్యాయి. ఈ చెరువు నిర్మాణంలో 18.17 ఎకరాలు రైతుల భూములు, 18.075 రెవెన్యూ భూములు ఇచ్చారు. పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో చెరువు సమీపాన ఉన్న గుట్ట వద్ద అటవీ భూములు ఉన్నాయని ఆ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పెద్దపల్లి ఫారెస్ట్ రేంజి అధికారి సీహెచ్ నాగయ్య, డిప్యూటీ రేంజి అధికారి దేవదాస్, నీటి పారుదల శాఖ డీఈఈ రమేశ్, ఏఈఈ శ్రీనివాస్ గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. అటవీ భూముల సరిహద్దులను గూగుల్ మ్యాప్, లేయర్లను పరిశీలించి తదుపరి నిర్ణయం కోసం కలెక్టర్‌కు నివేదిస్తామని ఎఫ్ఆర్‌వో నాగయ్య తెలిపారు.

ఓసీపీ-2 సందర్శన

రామగిరి,జనవరి 30: కార్పొరేట్ సర్వే జీఎం శశికాంత్ రవి మంగళవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 గని సందర్శించారు. వ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను పరిశీలించారు. పని స్థలాల గురించి సర్వే పటంలో విశ్లేషించి గని జీవితకాలం పెంచేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సర్వే అధికారి జైనుల్లాబద్దీన్, డీజీఎం వెంకటేశ్వర్లు, జీఎల్ రాజు ఇతర అధికారులు ఉన్నారు.

మహాత్ముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దపల్లి : నివాళులర్పిస్తున్న అధికారులు

పెద్దపల్లి, జనవరి30: సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహాత్మా గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ సూచించారు. మంగళవారం సమీకృత కలెక్టర్ సమావేశం మందిరంలో గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి నివాళులర్పించారు.

కోల్‌సిటీ, జనవరి 30: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం అమరవీరుల దినోత్సవం, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఆర్ఐలు శంకర్‌రావు, కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం ఉన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు శంకర్ గౌడ్, డా. ఆనంద్‌బాబు, ప్రశాంత్, మారుతి, తిరుపతి, దేవరాజ్, మొగిలి పాల్గొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

సుల్తానాబాద్, జనవరి 30 : సుల్తానాబాద్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్యభవన్ ఎదుట గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. జడ్పీటీసీ స్వరూపాప్రకాశ్‌రావు ఉన్నారు.

ధర్మారం,జనవరి 30: మండల కేంద్రంలో గాంధీ వర్ధంతి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పీటీసీ పద్మజ, సర్పంచ్ జితేందర్ రావు, వైస్ ఎంపీపీ తిరుపతి, ఎంపీటీసీ-1 రాంబాబు, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి, జనవరి 30 : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ ఆపరేటర్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 30: పెద్దపల్లి పట్టణంలో భారీ వాహనాలు నడిపే ట్రక్, టిప్పర్, లారీ, డీసీఎం, ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు ట్రాఫిక్ నింబధనలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ట్రాఫిక్ ఎస్ఐ దత్తుప్రసాద్ శర్మ, భారీ వాహనాల యజమానుల సంఘం నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

రంగంపల్లి, కలెక్టరేట్, కమాన్ పాయింట్, అయ్యప్ప టెంపుల్ ఏరియాల్లో ట్రాఫిక్ ఎస్ఐ దత్తుప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేని వాహనదారులకు జరిమానా విధించారు.

చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేది లేదు

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌తో సింగిల్ విండో డైరెక్టర్లు

ముత్తారం, జనవరి 30: సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేది లేదని విండో ఉపాధ్యక్షుడు పోతిపెద్ది రమణారెడ్డి, డైరెక్టర్లు గిరి వీరేందర్, కొంకటి మల్లయ్య, అల్గం నిర్మల్‌పాపయ్య వెల్లడించారు. ముత్తారంలోని సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడారు. ముత్తారం సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన, అధికార దాహంతో భయభ్రాంతులకు గురి చేసిన తాము జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని మంథనిలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, మైదంబండ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, దొడ్ల రవీందర్ పాల్గొన్నారు.

బొట్లవనపర్తి జీపీ భవనం ప్రారంభం

ధర్మారం,జనవరి30: బొట్లవనపర్తిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం సర్పంచ్ ప్రమీల -శ్రీనివాస్ ప్రారంభించారు. ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో భవనాన్ని నిర్మించగా ఎంపీటీసీ సుజాత,వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బుచ్చమ్మ, తిరుపతమ్మ -లక్ష్మణ్, వినోద్, సంతోష్,లావణ్య-మహేశ్, కో ఆప్షన్ సభ్యులు శేఖర్ , అనసూర్య, విండో డైరెక్టర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీకి సమ్మె నోటీస్

జ్యోతినగర్, జనవరి 30: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఎన్టీపీసీలోని కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు సమ్మెనోటీస్ అందజేసినట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఇక్కడ సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఐన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్ సంఘాల నాయకులు శంకర్, చిలుక శంకర్, చందర్, లక్ష్మణ్, సత్యం, భూమయ్య, రాజ మల్లయ్య, నాగభూషణం, జయసింహా, శ్రీనివాస్ ఉన్నారు.

సర్వే మజ్దూర్ రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ జనవరి 30 : సర్వే జనరల్ మజ్దూర్ ఎంపికకు సింగరేణి సెక్టార్-3 పాఠశాలలో మంగళవారం రాత పరీక్షలు నిర్వహించారు. ఐదు ఖాళీలకుగాను 137మంది జనరల్ మజ్దూర్స్ దరఖాస్తు చేసుకుని 119 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఎస్‌వోటూజీఎం అబ్దుల్ సలీం, ఓసీపీ-3 పీవో మధుసూదన్, ఇంజినీర్ నర్సింహారావు, రక్షణాధికారి రవీందర్, డీజీఎం(సీ) ధనుంజయ్, ఐఈడీ మురళీకృష్ణ, ఓసీపీ-3 మేనేజర్ రమేశ్, డీజీఎం(పా) రాజేంద్రప్రసాద్, సర్వే అధికారి దేశాయి, డీవైపీఎం వేణుగోపాల్, సీనియర్ సర్వే అధికారి ఫణీంద్ర, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్ పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

కమాన్‌పూర్, జనవరి 30: మండలంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదును మంగళవారం ప్రారంభించారు. ప్రతి పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని కిరణ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శన్, మల్లేశ్వరరావు, రమేశ్, రవీందర్, సతీశ్ పాల్గొన్నారు.

అడ్రియాల గని సందర్శించిన డీఎంఎస్

రామగిరి, జనవరి 30: సింగరేణి ఏపీఏ ఏరియా అడ్రియాల లాంగ్‌వాల్ గనిని డీఎంఎస్ (ఎలక్ట్రికల్) బిశ్వనాథ్ బెహరా మంగళవారం సందర్శించారు. ముందుగా గని ఆవరణలో గల సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు పరిశీలించారు. అనంతరం గని లోపలికి వెళ్లి లాంగ్‌వాల్ 3వ ప్యానల్ ఏర్పాటు కోసం అమర్చిన విద్యుత్ పరికరాలు, వాటి పనితీరును చూశారు. విద్యుత్‌ను ఉపయోగించే సమయంలో రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు గనిలో భద్రత చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇంజినీర్ సీతారామం, రఘురాం, ఎస్‌వోఎం జనార్దన్, ఎస్‌వో రమేశ్, ఎస్ఈ బాలరాజు, అన్వేష్, అధికారులు ఉన్నారు.

యథావిధిగా సీసీఐ పత్తి కొనుగోళ్లు

పెద్దపల్లి, జనవరి30: జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు సాగుతాయని వస్తున్న తప్పుడు ప్రచారాన్ని రైతుల నమ్మవద్దన్నారు.

రైస్‌మిల్లులో తప్పిన ప్రమాదం

సుల్తానాబాద్ రూరల్ జనవరి 30 : కాట్నపల్లి శివారులోని గోపీకృష్ణ రైస్‌మిల్లో మధ్యాహ్న భోజన సమయంలో బాయిలర్ పేలింది. ఆ సయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రూ. కోటి వరకు నష్టం వాటిల్లినట్టు మిల్లు యాజమాన్యం పేర్కొంది. ప్రాణ నష్టం జరుగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ఎలిగేడు, జనవరి 30: ధూళికట్ట, ఎలిగేడులో కుష్టువ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. మండల వైద